

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 14 నవంబర్ 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం) ప్రచార జోరు



- వాడ వాడనా ఎర్రజెండా ప్రచార హోరు
- ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం
- మ్యానిఫెస్టోలు పంచుతూ ఓట్లడుగుతున్న కార్యకర్తలు
- అభ్యర్థి మల్లిఖార్జున్ గెలుపు కోసం కార్మికుల విరాళాలు
- నేడు ఇస్నాపూర్ చౌరస్తాలో బహిరంగ సభ
- హాజరుకానున్న సీఐటీయూ జాతీయ నేత సాయిబాబు, చుక్క రాములు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



పటాన్‌చెరు నియోజకవర్గం సీపీఐఎం అభ్యర్థి మల్లిఖార్జున్ గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గమంత కలియ తిరుగుతూ ఓటర్లను కలుస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఎర్రజెండా అభ్యర్థికి ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ఊరూ వాడా కంపెనీ, కాలనీ తేడా లేకుండా ఓటర్లను కలుస్తూ సీపీఐఎం ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను పంచుతున్నారు. సీపీఐఎం చేసిన పోరాటాలు, ఆందోళన కార్యక్రమాలను వివరిస్తున్నారు. పటాన్‌చెరు సమగ్రాభివృద్ధి కోసం సీపీఐఎంను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పారిశ్రామిక వాడల్లో ఆయా పరిశ్రమల కార్మికులు ఘనస్వాగతం పలుకుతూ అభ్యర్థి మల్లిఖార్జున్‌కు మద్దతు పలుకుతున్నారు. కంపెనీల యూనియన్లు విరాళాలు అందజేస్తున్నారు. పటాన్‌చెరు, అమీన్‌పూర్, జిన్నారం, గుమ్మడిదల, రామచంద్రాపురం మండలాలతో పాటు తెల్లాపూర్, అమీన్‌పూర్, బొల్లారం మున్సిపాలిటీల్లో ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారంలో ఇతర పార్టీల అభ్యర్థుల కంటే సీపీఐఎం ముందుంది. లక్షలాది మంది కార్మికులున్న నియోజకవర్గంలో సీపీఐఎం పోటీ చేయడంతో అపూర్వ స్పందన లభిస్తుంది. ఇన్నాళ్లు కంపెనీల్లోనే ఎర్రజెండాను మోసిన శ్రామికులు ఇప్పుడు రాజకీయంగా ఎన్నికల పోరాటంలోనూ ఎర్రజెండాలు పట్టు జైకొడుతున్నారు. పాలక పార్టీల వెనకాల కాదు పోరాడే శక్తులకు అండగా నిలుస్తామంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఇస్నాపూర్ చౌరస్తాలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. వేలాది మంది కార్మికులు, పేదలు, ప్రజలు హాజరుకానున్న సభకు జాతీయ, రాష్ట్ర నాయకులు సాయిబాబు, చుక్కరాములు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐఎం బరిలోకి దిగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో పటాన్‌చెరు నుంచి కార్మికోద్యమ నాయకులు మల్లిఖార్జున్ పోటీ

మిగతా 2లో...

విద్యార్థులే గులాబీ



వివరాలు 2లో...

అన్నారం కార్యదర్శి సస్పెన్షన్



వివరాలు 2లో...

వాసుదేవ ఆచార్య జీవితం ఆదర్శం

- మచ్చలేని రాజకీయ జీవితాన్ని గడిపిన ఆచార్య
- తుది శ్వాశ వరకు కార్మికవర్గ గొంతుకై..
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- సీపీఎం ఆధ్వర్యంలో సంతాప సభ

నవతెలంగాణ - పటాన్ చెరు

వాసుదేవ ఆచార్య జీవితం నేటి తరానికి ఆదర్శమని,మచ్చలేని రాజకీయ జీవితాన్ని వాసుదేవ ఆచార్య గడిపారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు. బాసుదేబ్ ఆచార్య మతికి సంతాపంగా పటాన్ చెరు లో జరిగిన సంతాప సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు రఘుపాల్ లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా చుక్క రాములు, రఘుపాల్ లు మ ట్లాడుతూ వరుసగా తొమ్మిది సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. వాసుదేవా ఆచార్యమతి పార్టీకి తీరని లోటని తొమ్మిది సార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎంపికైనప్పటికీ తుది వరకు ఆయన సాధారణ జీవితం గడిపారని అన్నారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ



సభ్యులుగా, చిన్నప్పటి నుంచి కార్మికుల ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. వివిధ కార్మిక సంఘాలలో కార్మిక యూనియన్లను ఏర్పాటు చేశాడని గుర్తుచేశారు. అనేక రంగాల పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. అతను 25 సంవత్సరాలు వివిధ రైల్వేస్ కమిటీలలో సభ్యుడనిబీ రైల్వే కన్వెన్షన్ కమిటీ, రైల్వేస్ బిల్లుపై జాయింట్ సెలెక్ట్ కమిటీ, రైల్వే మంత్రిత్వ శాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ మొదలైనహోదాల్లో పనిచేశారన్నారు. వాసుదేవ ఆచార్య చివరి

మిగతా 2లో...

పాపం పసిప్రాణాలు

- కన్నతల్లికి కడుపు కోత
- మెదక్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- పండుగపూట విషాదం
- టిప్పర్ ఢీ కొట్టడంతో ఇద్దరు పిల్లల మృతి
- కోమాలోకి వెళ్లిన తల్లి



నవతెలంగాణ-మెదక్

బంగారు భవిష్యత్ ఉన్న పిల్లల ప్రాణాలను టిప్పర్ మృత్యువు రూపంలో కబళించి కన్నతల్లికి కడుపు కోత మిగిల్చింది. దీపావళి టపాసులు కొనుగోలు చేసేందుకు తల్లితో కలిసి స్కూటీపై ఎంతో సంతోషంగా వెళ్లిన ఇద్దరు చిన్నారులు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. అల్లారుముద్దుగా పెంచుకున్న పిల్లలు విగతజీవులుగా మారడాన్ని చూసిన తల్లి గుండె విలవిల్లాడింది. అయ్యో కొడుకా.. అయ్యో బిడ్డా.. నేనెట్లా బతికేది.. అంటూ తల్లి గుండెలవిసేలా రోధించిన తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. ఈ హృదయవిదారక ఘటన మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం

మిగతా 2లో...

నవతెలంగాణ

పాపం పసి ప్రాణాలు

(మొదటి పేజీ తరువాయి)

కాద్లూర్‌కు చెందిన తాలారి శ్రీనివాస్, అన్నపూర్ణ దంపతులకు పృథ్వీతేజ, ప్రణయ్‌తేజ సంతానం. మెదక్ పట్టణంలోని జంభికుంటలో కొంత కాలంగా అద్దెకు ఉంటున్నారు. కొంతకాలం క్రితం డీఎస్పీ వద్ద హెూమ్‌గార్డ్‌గా విధులు నిర్వర్తించిన భర్త శ్రీనివాస్ రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మెదక్ కస్తూర్బాలో టీచర్‌గా పని చేస్తున్న అన్నపూర్ణ తమ ఇద్దరు పిల్లలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం దీపావళి పండుగను పురస్కరించుకుని టపాసులు కొనుగోలు చేసేందుకు స్కూటీపై ఇద్దరు పిల్లలను తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యంలో మెదక్ గోల్కొండ వీధి, ప్రధాన రహదారి వద్ద టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రోడ్డుకు ఓ వైపు తల్లి పడిపోగా టిప్పర్ వైపు ఇద్దరు పిల్లలు పడ్డారు. టిప్పర్ టైర్ ఆ ఇద్దరి తలలపై నుంచి వెళ్లడంతో మెదడు చిట్లిపోయి నుజ్జునుజ్జై అక్కడికక్కడే మృతి చెందారు. తేరుకున్న తల్లి పిల్లల మృతదేహాలను చూసి గుండెలు బాదుకుంటూ రోదించి, స్పృహ కోల్పోయి షాక్‌లోకి వెళ్లిపోయింది. ఈ హృదయ విదారక ఘటన చూసిన ప్రతి ఒక్కరూ పాపం పసి పిల్లలు అంటూ కన్నీటిపర్యంతమయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. తల్లి అన్నపూర్ణను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి సంగారెడ్డికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి కోసం పాటుపడతా: సీపీఎం అభ్యర్థి

నవతెలంగాణ-గుమ్మడిదల

'పటాన్‌చెరు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడతాను. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే సీపీఎంను గెలిపించండి' అని సీపీఎం అభ్యర్థి మల్లికార్జున్ ఓటర్లను కోరారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామికవాడలోని న్యూలాండ్ పరిశ్రమ వద్ద జరిగిన సభలో సీపీఎం అభ్యర్థి జే మల్లికార్జున్ కార్మికులతో కలిసి మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రశ్నించే వాళ్లు లేకపోతే ప్రజా సమస్యలు పరిష్కారం కావన్నారు. మిగతా అభ్యర్థులు వ్యాపారాలు, డబ్బుల కోసమే పని చేస్తారన్నారు. తాను ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పని చేస్తానని అన్నారు. 30 ఏళ్ల నుంచి కార్మికుల, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్నానని, అనేక కంపెనీలలో వేతన ఒపందాలు చేశానని, కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్ చేయించానని, సింగూర్ జలాల కోసం, మెట్రో, ఇండ్ల స్థలాలు, భూములు, రేషన్ కార్డుల కోసం అనేక ఉద్యమాలు చేశామన్నారు. సమస్యలపై పోరాడే వాళ్లు లేకపోతే ప్రజా సమస్యలు పట్టించుకునే వారి కరువు అవుతారన్నారు, పటాన్చెరువు శరవేగంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలంలో వంద పడకల ఆసుపత్రి కోసం కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్, పాలిటెక్నిక్, మరో ఐటిఐ కోసం ప్రయత్నం చేస్తానని అన్నారు. మెట్రో ఇస్నాపూర్ వరకు రావడం కోసం కృషి చేస్తానన్నారు, పేదలందరికీ ఇళ్ల స్థలాల కోసం పోరాడతానని చెప్పారు. సుత్తి కొడవలి చుక్క గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య, ఏ మల్లేశం, మహేందర్ రెడ్డి ,నాగరాజు, నర్సమ్మ నరసింహులు, శ్రీధర్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

సీపీఎంకు అవకాశం కల్పించండి



నవ తెలంగాణ - అమీన్ పూర్

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత 30 ఏళ్లుగా నిరంతరంగా సేవ చేస్తున్న తనను గెలిపించాలని కోరుతూ పటాన్‌చెరు నియోజకవర్గం సీపీఎం అభ్యర్థి మల్లికార్జున్ కోరారు. సోమవారం అమీన్పూర్ మున్సిపాలిటీలోని బీరంగూడ జయలక్ష్మి నగర్, ఏషియన్ పెయింట్ కాలనీ, మారుతి నగర్ కాలనీ, మల్లారెడ్డి కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు సీపీఎం అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ ప్రాంతంలో అనేక రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో ఈ ప్రాంతంలో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాయిని నర్సింహారెడ్డి, జార్జ్, శ్రీనివాస్ రెడ్డి, ఐద్వ సంఘం నాయకురాలు, సిఐటియు నాయకులు, మహిళా సంఘం కార్యకర్తలు, కార్మికులు, వివిధ కాలనీవాసులు ప్రచారం నిర్వహించారు.

వాసుదేవ ఆచార్య జీవితం ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

వరకు కార్మికవర్గ గొంతై నిలిచారని గుర్తు చేశారు. పార్లమెంటులో కార్మికుల హక్కులు, రైతులు మొదలైన వాటికి సంబంధించిన అనేక సమస్యలను లేవనెత్తాడన్నారు. ట్రేడ్ యూనియన్ నాయకులుగా కోల్ రంగంలో విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ కార్మిక, రైతాంగాం పక్షాన నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంరాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు, కార్యదర్శివర్గ సభ్యులు బీరం మల్లేష్, నాయకులు నాగేశ్వర్ రావు, కష్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న సొసైటీ అధికారులు



నవతెలంగాణ-కౌడిపల్లి

మహమ్మద్‌నగర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో బస్తాకు 41.300 కిలోలు పెట్టాల్సి ఉండగా 43 నుంచి 44 కిలోలు తూకం వేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని మహమ్మద్‌నగర్ సొసైటీ సెంటర్లో రైస్‌మిల్లర్లు అధికారులు కుమ్మక్కై 42.700 కిలోల తూకం వేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఇలా క్వింటాల్‌కు నాలుగు కిలోలు ఎక్కువగా తూకం వేయడంతో నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సంచికి 42 కిలోలు తీసుకోవాలని చెప్పినప్పటికీ సొసైటీ అధికారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై క్వింటాల్‌కు నాలుగు కిలోలు ఎక్కువగా తూకం వేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 43 కిలోలు తూకం వేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్ని కేంద్రాలలో 45 వరకు తూకం వేస్తున్నట్లు తెలిపారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పండించిన పంట చివరకు అన్యాయంగా అధికారుల పాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలతో లాభం లేదని, దళారుల కంటే అధ్వానంగా తయారయ్యారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన తూకం ప్రకారమే కొనుగోలు చేసేటట్లు చూడాలని కోరారు.

అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి అఫిడవిట్‌పై అభ్యంతరం

హైకోర్టు న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకుల ఆరోపణ

నవతెలంగాణ జోగిపేట



కుటుంబ సభ్యుల, ఆదాయ వివరాల సమాచారాన్ని అందోలు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ వేసిన నామినేషన్ అఫిడవిట్‌లో పొందుపరచలేదని కాంగ్రెస్ అభ్యర్థి ఏజెంట్ అద్దంకి వీరన్న, అనిల్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాదులు రాంబాబు, శ్రీధర్ తెలిపారు. సోమవారం నామినేషన్ పత్రాల పరిశీలన అనంతరం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులు తన పేరిట, కుటుంబ సభ్యుల పేరిట ఆస్తులు, ఖర్చులు, అప్పుల వివరాలను అఫిడవిట్‌లో చూపించాల్సి ఉంటుందన్నారు. అందుకు విరుద్దంగా ఎమ్మెల్యే అపడవిట్‌లో తన ఆస్తి వివరాలను, కుటుంబ సభ్యుల వివరాలను తప్పుగా చూపించారని ఆరోపించారు. బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న క్రాంతికిరణ్ తన నామినేషన్ పత్రాలలో పొందుపరిచిన అఫిడవిట్‌లో పూర్తి వివరాలను ఇవ్వలేదన్నారు. 2021-22కు సంబంధించి తనకు వార్షిక ఆదాయం జీరో అని చూపించారని తెలిపారు. అతనికి కుమారుడు చంటి ఆశాంక్ మైనర్ బాలుడు ఉన్నప్పటికీ ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొనలేదని తెలిపారు. ఎన్నికల నిబంధనలను పాటించకుండా, ఎన్నికల సంఘాన్ని తప్పుదోవ పట్టించినందుకు అతని నామినేషన్‌ను తిరస్కరించాలని కోరుతూ ఫిర్యాదు చేశామన్నారు. మూడు రోజుల్లో చర్యలు తీసుకోకుంటే హైకోర్టుకు వెళ్తామని తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఓడిపోతామని తప్పుడు ఆరోపణలు

ప్రజాక్షేత్రంలో ఓడిపోతామని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పుల్కల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎం.విజయ్ కుమార్, సీనియర్ నాయకులు వీరభద్రరావు అన్నారు. ఎన్నికల నామినేషన్ పత్రాలలో అన్నీ సక్రమంగానే తాము పొందుపరిచామని, రిటర్నింగ్ అధికారి కూడా పరిశీలనలో తమ నామినేషన్ ఆమోదించారని తెలిపారు. అందోల్‌లో రెండోసారి బీఆర్ఎస్ గెలుస్తుందని, దీన్ని జీర్ణించుకోలేని కొందరు నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. నాయకులు రామ గౌడ్, జగన్ రెడ్డి, అశోక్, దామోదర్ రెడ్డి, అర్పత్, కాజా పాషా ఉన్నారు.

సీపీఐఎం ప్రచార జోరు

(మొదటి పేజీ తరువాయి)



చేస్తున్నారు. బలమైన ప్రజా పునాది కల్గిన సీపీఐఎం పోటీ చేస్తుండడంతో ప్రధాన పార్టీలకు కంటిలో నలుసులా మారింది. కార్మికుల హక్కుల కోసం నిరంతరం నిలబడి కొట్లాడి డిమాండ్లను సాధించిన సీపీఐఎంను కాదని పాలక పార్టీలకు ఓట్లేయబోమంటూ శ్రామికులు శపథం పూనుతున్నారు. ఇన్నాళ్లు మేమంతా కంపెనీలో యూనియన్ తరపున మాత్రమే ఎర్రజెండాలు మోసేవాళ్లమని ఇంటికాడ ఆయా పాలక పార్టీలకు ఓట్లేసే వాళ్లమని బాధపడే కార్మికులంతా సీపీఐఎంకు ఓటేస్తామంటూ ప్రచారంలో పాల్గొంటున్నారు. తమ వేతనాల పెంపు, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కొట్లాడి తోడుగా నిలిచే ఎర్రజెండా అభ్యర్థి మల్లిఖార్జున్‌ను గెలిపించుకుంటామంటున్నారు. సీపీఐఎం నాయకులు, కార్యకర్తలు, ఎర్రజెండా అభిమానులు, సానుభూతిపరులు ప్రచారం చేస్తున్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న సీపీఐఎం అభ్యర్థి

పటాన్‌చెరు నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో సీపీఐఎం అభ్యర్థి మల్లిఖార్జున్ దూసుకుపోతున్నారు. నామినేషన్ వేసిన రోజే భారీ జనసమీకరణతో ఊరేగింపు చేశారు. పటాన్ చెరులో ఎర్రజెండాల రెపరెపలాడుతున్నాయి. నియోజకవర్గంలోని పటాన్‌చెరు, అమీన్‌పూర్, రామచంద్రాపురం, గుమ్మడిదల, బొల్లారం, తెల్లాపూర్ ప్రాంతాల్లోని వివిద కాలనీలు, నగర్లలో సీపీఐఎం బృందాలుగా ఏర్పడి ప్రచారం చేస్తున్నారు. ఎర్రజెండాకు ఓటేయాలని కోరుతూ కరపత్రాలు పంచుతున్నారు. బీరంగూలో జయలక్ష్మీనగర్, ఏసియన్ పేయింట్ కాలనీ, మారుతీనగర్, మల్లారెడ్డికాలనీలో కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. వందనాపురి కాలనీ, ఇంక్రీస్ సాట్‌కాలనీ, ఉసిబాయి, తులసీనగర్‌లోనూ ప్రచారం చేస్తున్నారు. పటాన్‌చెరు, శాంతినగర్ కాలనీ, వెంకటేశ్వరనగర్‌కాలనీ, మారుతీనగర్, గుమ్మడిదల, అమీన్‌పూర్, లింగమయ కాలనీ, టైలర్స్ కాలనీలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. 391 పోలింగ్ బూతుల పరిధిలోని ఓటర్లను కలిసి ఓట్లేయించుకునేలా సీపీఐఎం నాయకులు, కార్యకర్తలు ప్రచారం సాగిస్తున్నారు. ప్రతి ఏరియాకు ఇంచార్జీలు, టీమ్ సభ్యుల చొప్పున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గుమ్మడిదల ఏరియాలో ఎ. మల్లేశం, కడారి నాగరాజు, మహేందర్‌రెడ్డి, శ్రీధర్ ప్రచారం చేస్తున్నారు. జిన్నారం మండలంలో ఎం.నర్సింహులు, చంద్రశేఖర్, కురాకుల రాజయ్య, బొల్లారం లో ఎన్.నర్సింహ్మారెడ్డి, ఎన్.రమేష్, అమీన్‌పూర్ మున్సిపాలిటీ, మండలంలో పి.పాండురంగారెడ్డి, మహిపాల్, చిరంజీవి, విద్యాసాగర్, బాలమణి, పటాన్‌చెరులో కె. రాజయ్య, ప్రవీణ్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, సుధాకర్, మాణిక్, వాజీద్ అలీ, యాదగిరి, మహేష్, నర్సింగరావు, రామచంద్రాపురం ఏరియాలో జి.సాయిలు, అశోక్, మధుసూదన్‌రెడ్డి, భారతీనగర్‌లో బి.రాంచందర్, బాబురావు, నాగప్రసాద్, పెంటయ్య, వీరన్‌రావు, శ్రీనివాస్, శంకర్, తెల్లాపూర్ ఏరియాలో ఎస్.ఎల్లయ్య, రామారావు, పాపయ్య ఎన్నికల ప్రచార బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు. పారిశ్రామిక కార్మికులు సుత్తికొడవలి సుక్క గుర్తుకు ఓటేసేలా ఆ రంగాన్ని చూస్తున్న బీరం మల్లేశం ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు.

ఇస్నాపూర్‌లో బహిరంగ సభ: గొల్లపల్లి జయరాజు

సీపీఐఎం అభ్యర్థి గెలుపు కోసం నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా మంగళవారం ఇస్నాపూర్ చౌరస్తాలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు భారీగా తరలిరానున్నట్లు పేర్కొన్నారు. వేలాది మంది హాజరుకానున్న బహిరంగ సభకు ఆ పార్టీజాతీయ నాయకులు సాయిబాబు, చుక్కరాములు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. సీపీఐఎం నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

విద్యార్థులే గులాబీ

నవతెలంగాణ తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

నవభారత నిర్మాతగా, స్వతంత్ర భారతావని మొట్టమొదటి ప్రధాన మంత్రిగా అంతులేని కీర్తిని సంపాదించుకున్న పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినమే బాలల దినోత్సవం. రోజా పువ్వులన్నా, పసిపిల్లలన్నా విపరీతంగా ప్రేమించే నెహ్రూజీకి గీతా స్కూల్ విద్యార్థులు గులాబీగా మారి ఆయనకు ఘనమైన నివాళి అర్పించిన దృశ్యం ముచ్చట గొలుపుతోంది. గీతా స్కూల్ ప్రాంగణంలో వందమంది చిన్నారులు నెహ్రూ వేషధారణలో రక్షణగా నిలబడగా మధ్యలో గులాబీ ఆకారంలో కూర్చున్న విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్ మరియు మున్సిపల్ చైర్మన్ బి.రాఘవేందర్ గౌడ్, డైరెక్టర్ మరియు మున్సిపల్ కౌన్సిలర్ కె.నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అన్నారం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ - గుమ్మడిదల

గుమ్మడిదల మండలం అన్నారం పంచాయతీ పరిధిలో నిషేధిత ప్రభుత్వ భూమి 261 సర్వే నంబర్ లో ప్రైవేటు వ్యక్తులకు ఇంటి నంబర్లు కేటాయించిన పంచాయతీ కార్యదర్శి జీ.ఎం.సుదర్శన్‌ను తక్షణమే విధుల నుంచి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ప్రకటించారు. ప్రభుత్వ నిషేధిత భూమిలో ఐదుగురు ప్రయివేట్ వ్యక్తులకు పంచాయతీ కార్యదర్శి ఇంటి నెంబర్లు కేటాయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శి తన కుమారుల పేరున, ఒక వార్డు సభ్యుని కుటుంబ సభ్యులకు ఇంటి నంబర్లు కేటాయించనట్లు ఇంచార్జి సర్పంచ్ మేడిపల్లి మురళి ఫిర్యాదు మేరకు గుమ్మడిదల మండల పంచాయతీ అధికారిని ప్రాథమిక విచారణ నివేదిక సమర్పించడంతో అతన్ని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కేటాయించిన ఇంటి నంబర్లను తక్షణమే తొలగించినట్లు జిల్లా పంచాయతీ శాఖ అధికారులు తెలిపారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-మద్దూరు

అసెంబ్లీ ఎన్నికలు శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించడానికి సిద్దిపేట సీ.పీ శ్వేత ఆదేశాల మేరకు మద్దూరు మండల కేంద్రంలో సోమవారం చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వేయమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బుల ఆశ చూపిన, ప్రలోభ పెట్టిన మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సంఘం నియమవాలికి విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాలలో ఎవరైనా అల్లర్లు గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామ ప్రజలు స్పందించి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. మద్దూరు, చేర్యాల ఎస్ఐలు షేక్ యూనుస్ అహ్మద్ అలీ, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఒకటి తిరస్కరణ.. 17 ఆమోదం..



నవతెలంగాణ - మెదక్

మెదక్ శాసన సభ నియోజకవర్గంలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లలో ఒకటి తిరస్కరణకు గురవగా, 17 నామినేషన్లు ఆమోదం పొందినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సోమవారం మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్క్రుటినీని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. మెదక్ నియోజకవర్గంలో మొత్తం 18 నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం జరిగిన స్క్రుటినీలో అఫిడవిట్ అసంపూర్తిగా ఉన్నందున జంగపల్లి రంగా గౌడ్ నామినేషన్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. మిగతా 17 నామినేషన్లు ఆమోదం పొందాయన్నారు. పద్మాదేవేందర్ రెడ్డి (భారత రాష్ట్ర సమితి), మైనంపల్లి రోహిత్ (భారత జాతీయ కాంగ్రెస్), లక్ష్మి అంసాన్ పల్లి (బహుజన్ సమాజ్ పార్టీ), పంజా విజయ్ కుమార్ (భారతీయ జనతా పార్టీ), ఆలేటి సంతోష్ రెడ్డి (అలయన్స్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ), చింతల నర్సింహులు (యుగ తులసి పార్టీ), వనం పుల్లయ్య (మార్కిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా, యునైటెడ్), బొడ్డు దేవదాసు (ఇండియన్ బిలీవర్స్ పార్టీ), వనపర్తి రోహిత్ (భారత చైతన్య యువజన పార్టీ), స్వతంత్ర అభ్యర్థులుగా కదిరి ప్రభు స్వరూప, ఎ.కుమార్, కొమ్మాట స్వామి, గడ్డమీది నాగరాజు గౌడ్, పాట్లోళ్ళ బాపు రెడ్డి, లస్మ గల్లాపద్మ, లంబాడీ తార్యా నాయక్, మైనంపల్లి వాణి ప్రతిపాదిత నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు తెలిపారు.

అసైన్డ్ భూమి పట్టా భూమిగా హక్కులు కల్పిస్తాం

- ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్
- ప్రచారం నిర్వహించిన ప్రభాకర్ రెడ్డి తనయుడు పృథ్వి రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అసైన్డ్ భూమి ఉన్న రైతులకు పట్టా భూమిగా హక్కులు కల్పిస్తామని ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు. మండలంలోని అనంతసాగర్, ఉల్లి, గొల్లపల్లి, రాంపూర్, సోములతండ, వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభాకర్ రెడ్డి తరుపున సోమవారం ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు పృథ్వి కుమార్ రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారూఖ్‌హుస్సేన్ మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు గంటలు ఇస్తుందని తెలంగాణలో 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు కొత్త పృథ్వి కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డిని రెండుసార్లు ఎంపీగా ఆశీర్వదించారని, ఏడు నియోజకవర్గాల్లో దుబ్బాక నియోజకవర్గం ఎన్నో నిధులు తెచ్చి అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, రాజగోపాల్, మాజీ పీఎసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, అనంతసాగర్ సర్పంచ్ వెంకటేశం గారి లక్ష్మీ సిద్ది రాములు, ఉల్లితిమ్మాయపల్లి సర్పంచ్ నీరుడి సత్తమ్మ యువ నాయకులు వెంకటేశం గారి మధు, నిరుడి ప్రశాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ బే షరతుగా క్షమాపణ చెప్పాలి

సర్పంచ్ కాశ బోయిన భాస్కర్



నవతెలంగాణ- చేగుంట

డబ్బులు తీసుకుని తాను కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయానని ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ఆరోపించడం సరైంది కాదని సర్పంచ్ కాశబోయిన భాస్కర్ అన్నారు. మండలంలోని పోలంపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కష్టపడి పనిచేశానే తప్ప ఏ పార్టీ వద్ద రూపాయి కూడా తీసుకోలేదన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో రాంపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ తాను డబ్బులకు అమ్ముడు పోయానని అనడం సిగ్గుచేటన్నారు. పదవుల కోసం పార్టీలు మారడం ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ నైజం అని విమర్శించారు. 24 గంటల్లోగా తమకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, బీసీ సెల్ నాయకులు అన్నం అంజనేయులు, నాయకులు ఆగమయ్య, బోయిని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా గీతా హై స్కూల్‌లో చిల్డ్రన్స్ డే



నవ తెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

తూప్రాన్ గీతా స్కూల్‌లో ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మైదానంలో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. సుమారు మూడు వందల మంది విద్యార్థులు "చిల్డ్రన్స్ డే" ఆకారంలో కూర్చుని ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ బి.రాఘవేందర్ గౌడ్, డైరెక్టర్, మున్సిపల్ కౌన్సిలర్ కె.నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

సెలవు ప్రకటనలో గందరగోళం, విద్యార్థుల చదువులు ఆగం



నవతెలంగాణ-నార్సింగి

దీపావళి పండుగ సెలవు ప్రకటించడంలో ఏర్పడిన గందరగోళం వల్ల బడులలో సోమవారం విద్యార్థుల సంఖ్య నామ మాత్రంగా ఉండ పోయింది. ముందు దీపావళి సెలవును నవంబర్ 13న ప్రకటించిన సెలవును ప్రభుత్వం రద్దు చేస్తూ సమయం దాటిన అనంతరం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ గందరగోళం మధ్య స్కూళ్ళలో విద్యార్థుల హాజరు శాతం సోమవారం చాలా తక్కువగా నమోదు అయింది. మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 454 విద్యార్థులకుగాను కేవలం 54 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. మండల ప్రాథమిక పాఠశాలలో మొత్తం 143 విద్యార్థులకుగాను 51 మంది హాజరయ్యారు. ఉపాధ్యాయులు సైతం సగం మంది విధులకు హాజరుకాలేదు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం నుంచి విద్యార్థులకు ఇంటికి పంపించి వేయడం కొసమెరుపు. సెలవు ప్రకటించడంలో ప్రభుత్వ వైఖరి పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

సపాయి కార్మికులకు దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

దీపావళి పండుగను పురస్కరించుకొని సఫాయి కార్మికులకు దుస్తులను పంపిణీ చేసినట్టు కాళ్ళకల్ తాజా మాజీ ఇంచార్జ్ సర్పంచ్ ఎస్‌పి కాళీదాసన్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సఫాయి కార్మికులకు పండగలకు బట్టలను పంపిణీ చేస్తుండడంతో కార్మికులు అభినందనలు తెలిపారు. సఫాయి కార్మికులు పండగ పూట ఇబ్బందులకు గురికావద్దని వారు ఆనందంగా ఉంటేనే గ్రామం శుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

శాసనసభ ఎన్నికల్లో నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్ శెట్కార్ అన్నారు. సోమవారం పెద్ద శంకరం పేటలో బాయికాడి పద్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల స్థాయి ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనకు అధిష్టానం కేటాయించిన టికెట్‌ను త్యాగం చేసి సంజీవరెడ్డికి ఇప్పించడం జరిగిందన్నారు. నియోజకవర్గ స్థాయిలో అందరూ విభేదాలు వీడి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు భూకబ్జాలకు పాల్పడుతున్న విషయం మండల ప్రజల అందరికీ తెలుసేనన్నారు. నాయకులు ఇంటింటికి తిరిగి ఆరు గ్యారెంటీల గురించి ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంజీవరెడ్డి మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మిగిల్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్ శెట్కార్, పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, కర్ల, శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాయిని మధు దానం పల్లి నారా గౌడ్ రాజేందర్ గౌడ్, దాచ సంగమేశ్వర్, అంజిరెడ్డి, జైహింద్ రెడ్డి, ఎంపీటీసీ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా సర్వీన్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన సంయుక్త కార్యదర్శిగా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామానికి చెందిన కామునిగారి సర్వీన్‌గౌడ్ నియమితులయ్యారు. యువజన సంయుక్త కార్యదర్శిగా నియమించిన జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జ్ సురభి, తెలంగాణ యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డిలకు సర్వీన్‌గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. తన నియామకానికి సహకరించిన డీసీసీ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులరాలు ఆంక్షారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ శ్రావణ్‌రావ్, మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ గజ్వేల్ ప్రధాన కార్యదర్శి నర్సింహచారిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మెదక్ జిల్లా సాధారణ పరిశీలకుడిగా పృథ్వీరాజ్



నవతెలంగాణ-మెదక్

శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకుడిగా పృథ్వీరాజ్‌ను నియమించినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. జిల్లాలో ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. జిల్లాకు సాధారణ పరిశీలకులుగా ఉన్న పృథ్వీరాజ్ ఐడీఓసి రెసిడెన్షియల్‌లో సూట్ 3లో ఉన్న కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు పరిశీలకులు జిల్లాలోనే ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. ఏదైనా సమాచారం అందించాలనుకుంటే 8969698906, 08452 223010 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ- తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు యాభై మంది నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతోనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వస్తున్నట్టు తెలిపారు. కోనాయిపల్లికి గ్రామానికి చెందిన మన్నె కళ్యాన్ ఆధ్వర్యంలో యువకులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-చిలిపిచేడ్

శిలంపల్లి బీఆర్ఎస్ యువ నాయకుడు ఎల్లయ్య గారి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో గ్రామ యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సునితా లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డిని గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్ పలు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం గవ్వలపల్లిలోని కొయ్యమరితండ, సోమ్లా తాండ, శర్యాన్ తండా, జంగారాయి, చందాపూర్, మల్లుపల్లి గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి చెందలేదని ఎద్దేవ చేశారు. వచ్చేది ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి, గంగా నరేందర్, అరుణ, రంగారావు, వెంకట్ ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి సంబరాలు



నవతెలంగాణ -వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో ఉన్న ప్రతి గ్రామ గ్రామంలో దీపావళి సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. చీకటిని పారదోలి వెలుగులు నింపేదే దీపావళి దీపముల వరుస దీపాలతో విరజిల్లింది. దుకాణ సముదాయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటిల్లిపాదులతో టపాసుల శబ్దాలు నూతన వస్త్రాలు కొత్త అల్లుళ్లతో ఊరంతా సంబరాలు చేసుకున్నారు. మండల పరిధిలో జలాల్పూర్ గ్రామంలో ప్రత్యేకంగా రావణాసురుని బొమ్మను తయారు చేసి గ్రామ చావిడి వద్ద గ్రామస్తులతో కలిసి బొమ్మల్లో టపాకాయలు పేర్చి రావణాసురుని బొమ్మను దహనం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఆనంద కేరింతల మధ్య దీపావళి సంబరాలు చేసుకున్నారు.

నవతెలంగాణ

పట్టుబడిన నగదు చెల్లింపు

- రూ.1,37,88,870 నగదు అందజేత
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ - మెదక్

ఎన్నికల నేపథ్యంలో పోలీసు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల ద్వారా చేసిన తనిఖీల్లో పట్టుబడిన నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ తిరిగి చెల్లించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా సోమవారం పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల ద్వారా పట్టుబడిన నగదు రూ.1,55,28,940 నుండి రూ 1,37,88,870 నగదు చెల్లించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు 2023 నేపథ్యంలో మెదక్ జిల్లా పరిధిలోని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఈనెల 09 నుండి 13 వరకు 60 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల ద్వారా 50 వేల కంటే ఎక్కువగా డబ్బులు ఉండి పట్టుబడి వచ్చిన దరఖాస్తుల విలువ రూ. 1,54,14,890-00 (అక్షరాల యాభై నాలుగు లక్షల పద్నాలుగు వేల ఎనిమిదివందల తొంబై రూపాయలు), అందులో నుండి 51 దరఖాస్తులకు సంబంధించిన వ్యక్తులు తగిన ఆధారాలు చూపిన తర్వాత జిల్లా గ్రీవెన్స్ కమిటీ, మెదక్ జిల్లా ద్వారా పరిష్కరించిన, తరువాత సంబంధీకులకు రూ.1,37,88,870-00 (అక్షరాల ఒక కోటి ముప్పైయేడు లక్షల ఎనభై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బైరూపాయలు) చెల్లించడం జరిగినట్లు తెలిపారు. మిగతా దరఖాస్తులు తగిన ఆధారాలతో సంబంధితులు ఇచ్చిన వెంటనే జిల్లా గ్రీవెన్స్ కమిటీ, మెదక్ జిల్లా ద్వారా పరిష్కరించి చెల్లించబడుతుందని తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ మెదక్ జిల్లా అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ 9281484100, జిల్లా ఆడిట్ అధికారి, జి రాకేష్, 9948213828, జిల్లా ట్రెజరీ అధికారి జిల్లా చిన్న సాయిలు 779934150, ఫ్లైయిన్ స్క్వాడ్ టీం ద్వారా ఎవరికైనా ఏదైనా సమస్య ఉత్పన్న మైనచో పైన పేర్కొనబడిన అధికా రులను న ంప్ర దించాలని తెలిపారు.

బీఆర్ఎస్ మండల కార్యవర్గ సభ్యుల నియమాకం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బోనగిరి మహేశ్ బీఆర్ఎస్ మండల కార్యదర్శిగా నియమాకమయ్యారు.



సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మహేశ్‌కు బీఆర్ఎస్ మండల కార్యదర్శిగా నియమాకపత్రం అందజేశారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అందజేసిన ఎమ్మెల్యే రసమయి గెలుపునకు విధేయుడిగా పని చేస్తానని మహేశ్ తెలిపారు. తన నియమాకానికి సహకరించిన మండల, గ్రామ బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తిరుపతికి బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులుగా నియమాకపత్రం అందజేశారు.

రేషన్ కార్డులే ఇవ్వని ప్రభుత్వం బీఆర్ఎస్

నవతెలంగాణ-మర్కుక్



బీఆర్ఎస్ ప్రభుత్వ 9 సంవత్సరాల పాలనలో పేదలకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూంలు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని కాశిరెడ్డిపల్లిలో ఆయన మాట్లాడుతూ రెండు సార్లు గజ్వేల్ నుంచి కేసీఆర్‌ను గెలిస్తే ఏనాడు ప్రజల వద్దకు రాలేదని, ప్రజల కష్టాలు పట్టించుకోలేదన్నారు. గజ్వేల్ ప్రజలను ఓట్లు అడగడానికి రానటువంటి నాయకులు కేసీఆర్ అని, స్థానికుడైన తూంకుంట నర్సారెడ్డిని చేతి గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగం వేంకటేష్, సింగం బాబురావు, సింగం కిరణ్, అప్పాలా అశ్వాత్ తదితరులున్నారు.

18న బీఆర్ఎస్ ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం

- ఎమ్మెల్సీ బండ ప్రకాష్ హాజరు
- ముదిరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ



నవతెలంగాణ జోగిపేట

ఈనెల 18 న బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ, అందోల్ నియోజకవర్గం కన్వీనర్ నాగభూషణం, పట్టణ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు శివ శేఖర్ లి పిలుపునిచ్చారు. సోమవారం ఆందోలు నియోజకవర్గం ముధిరాజ్ మఖ్య నాయకులు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మేళనంలో ముదిరాజు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ లు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ముధిరాజ్ నాయకులు చాపల వెంకటేశం, తుపాకుల సునీల్ కుమార్, అల్లె శ్రీకాంత్, పిట్ల లక్ష్మణ్, గంగాధర్, చేవెళ్ల విఠల్, నాయికోటి భాస్కర్, భాగన్న, బ్రహ్మం, మహేష్, నారాయణ, నర్సింలు, మాణయ్య తొట్ల లక్ష్మణ్ వివిద మండలాల ముఖ్య ముధిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

బొక్కల ఫ్యాక్టరీ నుంచి దుర్గంధం రాకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చేర్యాల



బొక్కల ఫ్యాక్టరీ నుంచి దుర్గంధం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం చేర్యాల మండలం చుంచనకోట గ్రామ శివారులో ఉన్న బొక్కల ఫ్యాక్టరీ వద్ద గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఫ్యాక్టరీ యజమానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నుంచి దుర్గంధం వెలువడడంతో గ్రామంలోని ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, దుర్గంధం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు.

వాడవాడల్లో ప్రచారం

- వార్డుల్లో కలియతిరుగుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు
- తమ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థన

నామినేషన్ల ఘట్టం ముగియడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీ అభ్యర్థులు, వారి తరపున నాయకులు, కార్యకర్తలు పట్టణాలు, గ్రామాలు, వార్డులు, వాడవాడల్లో కలియతిరుగుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. పార్టీ మ్యానిఫెస్టోల నుఓటర్లకు వివరిస్తున్నారు.

నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కర్కపట్లలో తూంకుంట నర్సారెడ్డి అధ్వర్యంలో సోమవారం పాములపర్తి ఎస్సీ కాలనీలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కి పతనం ప్రారంభమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేశం గౌడ్, ర్యాకం యాదగిరి, గుర్రాల నర్సింలు, పత్తి నర్సింలు యాదవ్ తదితరులున్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తామని మూడవ వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్, పంబాల అర్చన శివకుమార్ అన్నారు. సోమవారం 3, 4 వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అభివృద్ధిలో గజ్వేల్‌ని రాష్ట్రానికి ఆదర్శంగా ఉంచారన్నారు. మూడోసారి ఎమ్మెల్యే, సీఎంగా గెలిపించి మరింత అభివృద్ధి సాధనకు ప్రజల సహకరించాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి లక్ష మెజారిటీతో కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. మాజీ కో ఆప్షన్ షరీఫ్, బీఆర్ఎస్ నాయకులు కదుల్ల ఎల్లేషం, శ్రీరామ్ మల్లేశం, కుర్ర సాయి రెడ్డి, మామిడి నరేష్, మర్రి స్వామి, కరుణాకర్ రెడ్డి, ఏల్ల మల్లేశం, ఎల్ల శ్రీనివాస్, తుమ్మ శ్రీనివాస్, సాయి మహేష్, కృష్ణ, విటల్, కుమార్, పోచయ్య, రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

మత తత్వ పార్టీలకు ఓట్లు వేయవద్దని మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో స్థానిక కౌన్సిల్ సభ్యులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మూడోసారి గెలుపు ఖాయమన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓట్లు వేస్తే దేశం అధోగతి పాలవుతుందని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో బీజేపీ ఊసులేదని ఇతర ప్రాంతాల నుంచి తరలించి బీజేపీ నామినేషన్ పత్రాన్ని వేశారన్నారు. కాంగ్రేస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదన్నారు. ఈ నెల 30న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, అర్చన శివకుమార్, శ్యామల మల్లేష్ యాదవ్, రజిత గౌడ్, కూరాకుల శ్రీనివాస్, మామిడి విద్య రాణి శ్రీధర్, రహీముద్దీన్, గంగిశెట్టి చందన రవీందర్, అత్తిలి శ్రీనివాస్, సహిన సమీర్, అల్వాల బాలేష్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, లక్ష్మి కిషన్ రెడ్డి, గుంటుకు శిరీష రాజు, గోపాల్ రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు కౌన్సిలర్ దేవుని లలిత చంద్రయ్య తెలిపారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 16 వార్డులో ప్రచారంలో ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే దుబ్బాక అభివృద్ధి చెందిందని, కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఆకుల దేవేందర్ పలువురున్నారు.

నవతెలంగాణ-దుబ్బాక/ దుబ్బాక రూరల్

చీకట్లో మగ్గుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీల బ్రతుకుల్లో వెలుగులు నింపడం కోసమే ధర్మసమాజ్ ఆవిర్భవించిందని ధర్మసమాజ్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వెంకట ప్రసన్న స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని హసన్ మీరాపూర్, అప్పనపల్లి, అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్, ఎనగుర్తి గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా, సామాజికంగా జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. మండల నాయకులు చందు, అనిల్, సాయి, ప్రశాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా సోమవారం పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బండి రాజు, బట్టు ఎల్లం, బోడ చందు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని మాందాపూర్, పలుగుగడ్డ, కొండాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్ర బీఆర్ఎస్ ఇంచార్జ్, ప్రధాన కార్యదర్శి రాధా కృష్ణ శర్మ, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రవేశపెడుతున్న కళ్యాణ లక్ష్మీ , షాదీముబారక్, రైతు బంధు, రైతు భీమా, కేసీఆర్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరెలు, భూమి సమస్యలు లేకుండా ధరణి లాంటి అనేక పథకాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపిపి బాలేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, స్థానిక సర్పంచ్ భిక్షపతి, జహంగీర్, రాజేశ్వరి రవి, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి , డైరెక్టర్ యాదగిరి, కొండపోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల కోఆప్షన్ ఎక్బల్, మాజీ సర్పంచ్ జగదేవపూర్ కర్ణాకర్, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు ఆంజనేయులు, రమేష్, లక్ష్మణ్, శ్రీకాంత్, బాబు, శ్రీను, జహంగీర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిస్తే అక్రమాలు భూకబ్జాలు తప్ప ఎటువంటి అభివృద్ధి జరగదని జనగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాగపురి, వేచరేణి, చిట్యాల, దానం పల్లి, కమలాయపల్లి గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చెరువు మత్తడి స్థలాన్నే కబ్జా చేశారని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే చేర్యాల చెరువునే కబ్జా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, నాయకులు రామగళ్ళ పరమేశ్వర్, ముస్త్యాల యాదగిరి, ఆగంరెడ్డి, భీమా లక్ష్మణ్ పాల్గొన్నారు.



















నవతెలంగాణ-దుబ్బాక రూరల్

వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు యేల్లు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించగా తామంతా బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎలక్షన్ పరిశీలకులు వెంటగ్రామ సర్పంచ్ పోశెట్టి, ఎంపీటీసీ చిర్ర యాదగిరి, గ్రామ అధ్యక్షులు అస్క నర్సింలు, బూతు అధ్యక్షులు యాదగిరి, వెంకటరెడ్డి రాజురెడ్డి, కరికే శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, మూర్తి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న చేరికలు

- బీఆర్ఎస్ కార్యకర్తలను ప్రలోభాలకు గురి చేస్తున్నారు
- ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ప్రలోభలకు గురి చేస్తూ బీజేపీలో చేరాలని ఏర వేస్తున్నారని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం పాములపర్తి గ్రామానికి చెందిన ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజెవైఎం జిల్లా కార్యదర్శి బొడ్డు మధుసూదన్, బీజేపీ నాయకులు ప్రశాంత్, మహేష్, స్వామి, సర్దాని మహేష్, కర్రోళ్ల రవిలు, మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరిపంతులు పిట్ల సత్యనారాయణ, మేకల కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, నాయకులు రాజేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దుర్గ ప్రసాద్, మధుసూదన్ రెడ్డి, కిష్టాగౌడ్, సుధాకర్, మేకల శ్రీనివాస్ తదితరులున్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని రేగొండ గ్రామానికి చెందిన 100 మంది యువకులు సోమవారం బీఆర్ఎస్ యువనేత వొడితల ఇంద్రనీల్ సమక్షంలో సోమవారం గులాబీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఇంద్రనీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ దుష్ప్రచారాలను ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలని, హుస్నాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ మద్దతు ఇవ్వాలన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ అమలు చేస్తోందన్నారు.

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

దుబ్బాక మండల పరిధిలోని శిలాజినగర్ తండాకు చెందిన బీజేపీ నాయకులు బానోత్ కిషన్, మాలోత్ రమేష్, బానోత్ చక్రియ దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు యెల్లు రవీందర్ రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల పరిశీలకులు యెల్లు రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, గత ఉపఎన్నికల్లో మాయ మాటలతో మోసగించిన వారికీ ప్రజలే ఈ సారి తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, పార్టీ నాయకులు కిషన్ రెడ్డి, రవిగౌడ్, భాస్కర్, చందు, యువజన నాయకులు మహేష్ రెడ్డి, మూర్తి కరుణాకర్ రెడ్డి తదితరులున్నారు.









నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీఆర్ఎస్‌లోకి వివిధ గ్రామాల నుంచి ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో భారీగా చేరారు. సోమవారం బీఆర్ఎస్ హుస్నాబాద్ పార్టీ కార్యాలయంలో జనగాం గ్రామం నుంచి 70 మంది యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి సతీష్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వివిధ పార్టీల నుంచి యువకులు, మహిళలు, నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, పార్టీలో చేరుతున్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీలో అందరికీ సమున్నత స్థానం కల్పిస్తామన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ-మద్దూరు

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కేసిఆర్ లక్ష్యమని మద్దూరు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని మర్మముల గ్రామంలో సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరుశరాములు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మద్దూరు మండల ఉపాధ్యక్షులు కట్ట లింగం బీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసిఆర్ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, సీఎం కెసిఆర్ పాలన చూసి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కోఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మంద సుమన్, నాయకులు పివి నరసింహారెడ్డి, కూరెళ్ల బిక్షపతి పాల్గొన్నారు

మీకు తెలుసా !

ముత్యంరెడ్డి హ్యాట్రిక్



నవ తెలంగాణ- దుబ్బాక

ఉమ్మడి మెదక్ జిల్లా దొమ్మాట నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యేగా చెరుకు ముత్యంరెడ్డి మూడుసార్లు హ్యాట్రిక్ విజయం సాధించారు. చెరుకు ముత్యంరెడ్డి 1989, 1994, 1999లో వరుసగా ఎన్నికల్లో గెలుపొందారు. 1999లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో చెరుకు ముత్యంరెడ్డి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిగా పని చేశారు. 2009లో కాంగ్రెస్ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్‌గా పని చేశారు.

కార్యకర్త వినూత్న ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎలాంటి ఆటంకాలేకుండా ప్రతి ఒక్కరికి అందాలంటే మళ్లీ కారు గుర్తుకే ఓటు వేయాలంటూ సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన నాగరాజు అనే యువకుడు వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఒంటిపై కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ సర్కార్‌కు అండగా నిలవాలని రాసుకున్నాడు. దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. ఇలా తాను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించేందుకు కంకణం కట్టుకున్నారన్నారు.

పేదల భూములను కొల్లగొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

పేద ప్రజల భూములను కొల్లగొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకులు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరాలతో సర్వే చేయించి ఇక్కడి రైతులను ఆగం చేసే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రైతుల భూములను కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రయత్నం చేస్తుండడంతో వెంటనే మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లి సర్వే జరగకుండా నిలిపివేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, సల్లూరి మల్లేశం గౌడ్, కాసా కిష్టయ్య, బాబు, బైరయ్య, రాధాకృష్ణ, చార్వాక కుమార్, పసుల కాడి రమేష్ గొట్టం స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పరిపాలన నిరుపేదలకు వరం



నవతెలంగాణ-తొగుట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి తెలిపారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలి పించాలన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని, దుబ్బాకలో ముత్యమన్న పాలన తెచ్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిక్కుడు ఉప్పలయ్య, ఎస్సి మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొంగరి నర్సింలు, సీనియర్ నాయకులు పబ్బతి మల్లారెడ్డి, బెజబోయిన అనిల్, రాములు పాల్గొన్నారు.రి

మాదిగల పట్ల బీజేపీ మోస పూరిత వాగ్దానాలు



నవతెలంగాణ-నంగునూరు: తెలంగాణ మాదిగ, మాదిగ ఉపకులాల పట్ల బీజేపీ మోస పూరిత వాగ్దానాలు చేసేందుకు ప్రయత్నింస్తుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జి దేవులపల్లి రాజేందర్ ఆరోపించారు. అంబేద్కర్ సర్కిల్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ హామీ ఇస్తారని మాదిగలకు అడుగు దూరంలోనే ఏబీసీడీ వర్గీకరణ అంటూ రెచ్చగొట్టారన్నారు. గతంలో వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని మోసం చేశారని, ఇప్పుడు రాజకీయ ఉపన్యాసం చేసి మరోసారి మాదిగలకు డోకా ఇచ్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింహులు, కందికట్ల కిషన్, దేవులపల్లి కరుణాకర్, నాగిల్ల రవీందర్, దేవులపల్లి కృష్ణ, దమ్మగళ్ళ బిక్షపతి పాల్గొన్నారు.

కేసీఆర్ వైపే దుబ్బాక ప్రజలు



నవతెలంగాణ-దుబ్బాక: అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న సీఎం కేసీఆర్ వైపే దుబ్బాక ప్రజలు ఉన్నారని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు కాలం చెల్లిందని, ఈ రెండు పార్టీలను నమ్మే స్థితిలో దుబ్బాక ప్రజలు లేరన్నారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసిఆర్‌కు అండగా నిలబడాలనిన్నారు. బీఆర్ఎస్ 18 వార్డ్ అధ్యక్షుడు తుమ్మ భానుచందర్, గోనె మధు, జాకీర్, నియోజకవర్గ హార్డ్ వర్కర్ పండు పాల్గొన్నారు.

6
నవతెలంగాణ
సిద్దిపేట
మంగళవారం | 14.11.2023 | www.navatelangana.com

స్క్రూట్నీలో ఏడుగురి నామినేషన్లు తిరస్కరణ

నవతెలంగాణ-దుబ్బాక



ఎన్నికల్లో భాగంగా దుబ్బాక అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న 22 మంది అభ్యర్థులు 38 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎన్నికల అధికారి కార్యాలయంలో స్క్రూట్నీలో ప్రక్రియను నిర్వహించారు. స్క్రూట్నీలో 15మంది అభ్యర్థుల నామినేషన్లు సరిగా ఉన్నాయని, ఏడుగురు అభ్యర్థుల నామినేషన్లు పలు కారణాలచే తిరస్కరణకు గురైనట్లు జిల్లా అదనపు కలెక్టర్ దుబ్బాక ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులు జక్కుల నర్సింలు, దండ్ల నరేష్, సలకం రేణుక, మాధవ రెడ్డి, హనుమంత రెడ్డి, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థి గుండుకాడి కర్ణాకర్, భారత చైతన్య యోజన పార్టీ అభ్యర్థి యెల్ల శ్రీనివాస్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు విజయలక్ష్మి అసిస్టెంట్ ఎన్నికల అధికారి వెంకటరెడ్డి తిరస్కరణకు గురయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి వెంకటరెడ్డి పలువురున్నారు.

దళితులకు రెండు ఓట్ల పద్దతిని ప్రవేశపెట్టాలి

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-రాయపోల్



కమ్యూనల్ అవార్డును పునఃప్రారంభించి దళితులకు రెండు ఓట్ల పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అన్నారు. సోమవారం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు డిబిఎఫ్ రూపొందించిన దళిత్ మ్యానిపేస్టోను రాయపోల్ మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తరతరాలుగా అంటరానితనం, కుల వివక్షతకు గురవుతు నాణ్యమైన విద్య, ఉద్యోగం, వైద్యం, భూమి, రాజకీయ ప్రాతినిధ్యానికి దూరంగా నెట్టివేయబడ్డ దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలకు కట్టుబడి ఉంటు దళిత సాధికారత సాధించెందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిపెస్టోలలో హామీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, సామాజిక సేవకురాలు మహ్మద్ సుల్తానా, ఉమర్ పాల్గొన్నారు.

భవిష్యత్తుకు భరోసా ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లేసి గెలించాలని మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలోని పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి ఆహ్వానించారు.మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దే హ్యాట్రిక్ విజయం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దే హ్యాట్రిక్ విజయమని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు యెల్లు రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోనీ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక నియోజక ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయే స్థితిలో లేరని బీజేపీ, కాంగ్రెస్ మాటలన్ని నీటి మూటలేనని ఏద్దేవా చేశారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలు, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే ఎంపీని గెలిపిస్తాయనీ ధీమా వ్యక్తంచేశారు.

హామీలను అమలు చేయని కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- రాయపోల్



గత రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను అమలు చేయని కేసీఆర్‌కు రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుపేదలందరికీ ప్రభుత్వమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిస్తుందని చెప్పి ఏ ఒక్క గ్రామంలో కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, ముత్యంరెడ్డి, ఐలాపురం మహేష్, బాలకృష్ణ, విజ్ఞాన్ పాల్గొన్నారు.

....

ఎన్నికల నియమావళిని నిష్పక్షపాతంగా అమలు చేయాలి

నవతెలంగాణ-దుబ్బాక



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాంతవైన వాతావరణంలో ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ఐపీఎస్ సూచించారు. సోమవారం దుబ్బాక సీఐ కార్యాలయంలో సిద్దిపేట ఏసీపీ సురేందర్‌రెడ్డి, దుబ్బాక పోలీస్ నోడల్ ఎన్నికల అధికారి, ఏసీపీ చంద్రశేఖర్, దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ, దుబ్బాక, మిరుదొడ్డి, భూంపల్లి ఎస్ఐలు వి.గంగరాజు, నరేష్, భువనేశ్వర్ రావులను ఎన్నికల ఏర్పాట్లు, దళిత అంశాలపై సీపీ శ్వేత ఆరా తీశారు. మూడు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు పటిష్ట బందోబస్తు గురించి పలు సూచనలు చేశారు. బైండోవర్ కేసులు, నాన్ బెయిలబుల్ వారంట్ ఎక్సిక్యూటివ్, ప్రైవేట్ గన్ డిపాజిట్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్ మార్చ్, ఎన్ ఫోర్స్ మెంట్ వర్క్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎలక్షన్ సెల్ ఇన్ స్పెక్టర్ బిక్షపతి ఎస్బి ఇన్ స్పెక్టర్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-కొమురవెల్లి



ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సోమవారం కొమురవెల్లి మల్లన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో సీఐ సత్యనారాయణ రెడ్డి, కొమురవెల్లి, చేర్యాల ఎస్సైలు నాగరాజు, భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో కేంద్ర బలగాల అధికారులు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలన్నారు. గ్రామాలలోకి ప్రచారానికి వచ్చిన అభ్యర్థులను అడ్డుకోవద్దని, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లో పారా మిలిటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 ఫోన్ చేయాలన్నారు. ఏ పార్టీ వారైనా తమకే ఓట్లు వేయాలని ఇబ్బందులకు గురిచేస్తే డబ్బు, మద్యం ఆశ చూపిన, అల్లర్లకు గొడవలకు పాల్పడిన, సంఘటనలను యువకులు గ్రామస్తులు ఎవరైనా స్పందించి వీడియోలు, ఫోటోలు తీసి భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెట్టిన సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఫిర్యాదు చేయాలన్నారు.

ప్రజా సమస్యలపై ఆందోళన చేస్తే బైండోవర్లా

సీపీఎం నేతల బైండోవర్ పట్ల ఖండన

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్



నవతెలంగాణ-సంగారెడ్డి : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సిపిఎం నేతలు అతిమేల మాణిక్, ఎం. యాదగిరిలను సంగారెడ్డి తహసిల్దార్ కార్యాలయంలో బైండోవర్‌కు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. యాదగిరి మాట్లాడుతూ గుండాలు రౌడిలను చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వాళను బైండోవర్ చేసినట్లు ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజాస్వామిక పద్ధతిలో ఆందోళన ఉద్యమాలు చేసే సిపిఎం నేతలను బైండోవర్ చేయడం దారుణమన్నారు.. సిపిఎం నేతల బైండోవర్‌ను ఉపసంహరించాలన్నారు. నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు.

భర్తను హతమార్చిన భార్య

- ప్రియుడి మోజులోపడి పథకం ప్రకారం హత్య

- అనుమానంతో పోలీసులను ఆశ్రయించిన మృతుడి సోదరుడు

నవతెలంగాణ దుబ్బాక రూరల్

అక్రమ సంబంధానికి కట్టుకున్న భర్త అడ్డువస్తున్నాడని ప్రియుడి మోజులో పడి పథకం ప్రకారం హతమార్చింది ఓ భార్య .ఈ సంఘటన సిద్దిపేట జిల్లా అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరం పల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. మృతుడి బంధువులు, పోలీసుల కథనం ప్రకారం... రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన మైలీ నవీన్ కుమార్ (37) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. 13 సంవత్సరాల క్రితం చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ఉదయరాణితో వివాహం చేశారు. నవీన్‌కుమార్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్లగా అతడి భార్య పక్కింటి అబ్బాయి శ్యామ నాగరాజు అలియాస్ తరుణ్(23)తో అక్రమ సంబంధం పెట్టుకుంది. దుబాయ్ నుంచి వచ్చిన భర్తకు తెలవడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు మొదలయ్యాయి. ఎలాగైనా నవీన్ ను హతమార్చాలని ప్రియుడితో కలిసి మృతుడి భార్య నిర్ణయించుకున్నారు. నాగరాజు ఆదివారం రాత్రి నవీన్‌కు గ్రామ శివారులో మద్యం తాగించాడు. ఇంటికి వస్తున్న క్రమంలో నవీన్ నెత్తి, ముఖంపై కొట్టాడు. నవీన్‌ను ఇంటిలో వదిలేసి వెళ్లిపోయాడు. అనంతరం వారిద్దరూ కలిసి నవీన్ చేతులు కట్టేసి ఇంటి ఆవరణలో ఉన్న సంపులో 20 నిమిషాలు ముంచి హత్య చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

50వేల మెజార్టీతో ప్రభాకర్ రెడ్డిని గేలిపిస్తాం

నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాకలో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఎప్పుడో ఖాయమైందని, ప్రతిపక్ష నాయకుల ఓట్లు గల్లంతు అవుతాయని దుబ్బాక ఎన్నిక పరిశీలకులు యెల్లు రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, పెద్ద గుండవెల్లి గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన అసమ్మతితో ఉన్న కార్యకర్తలతో పాటు 30 మంది యువత బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి యెల్లు రవీందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో చేరిన వారీ వెంట గ్రామ అధ్యక్షులు మలుగారి ప్రేమ్, రవి, రేకులకుంట మాజీ చైర్మన్ బండారి రామచంద్రం, ఏఎంసీ డైరెక్టర్ చిన్ని సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ వేణు,దామోదర్ రెడ్డి, అటకారి రాములు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా హుస్నాబాద్ గడ్డ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ 2014కు ముందు మెట్ట ప్రాంతం కరువు కాటకాలతో తల్లడిల్లిన ప్రాంతమని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో హుస్నాబాద్‌లో జరిగిన పనులే అభివృద్ధికి చిరునామని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని 4, 16వ వార్డులలో హుస్నాబాద్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



గడపగడపకు బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని మల్లన్న బస్తీలో మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కాబట్టి మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వానికే అధికారం కట్టబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, బీరప్ప యాదవ్, సాయి కిరణ్ రెడ్డి, రత్నం, పుండరీకం, ప్రభునాయక్, శ్రీకాంత్ యాదవ్, శేషారెడ్డి, అశోక్ రెడ్డి, సంపత్, మల్లన్న యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని వివరించండి.. ప్రగతిని కొనసాగించండి

నవతెలంగాణ-పటాన్‌చెరు

దశాబ్ది కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రతీ ఒక్క ఓటరుకి వివరించి, సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నికల్లో గెలిపించేలా చైతన్య పరచాలని బీఆర్ఎస్ పటాన్‌చెరు అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన పటాన్‌చెరు డివిజన్ బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని 405 బూత్‌లలో 3,97,237 మంది ఓటర్లు ఉన్నారన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు తప్పని సరిగా ప్రతీ ఓటరును కలిసి పదేళ్ల అభివృద్ధిని సవివరంగా వివరించాలని కోరారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే అమలు చేయబోయే మేనిఫెస్టోను ప్రతీ గడపకు అందించాలని కోరారు. సమన్వయంతో పనిచేస్తే లక్ష మెజారిటీతోనియోజకవర్గంలో



బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని తెలి పారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ మెట్టుకుమార్ యా దవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్ నాయకులు మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, పార్టీ పట్టణాధ్యక్షులు అఫ్జల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రతి ఇంట్లో సంక్షేమం.. ప్రతీ గ్రామంలో అభివృద్ధి

నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్రంలో ప్రతీ ఇంట్లో సంక్షేమం.. ప్రతీ గ్రామంలో అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం నందిగామ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె శ్రీశైలం యాదవ్, ముత్తంగి గ్రామ ఉపసర్పంచ్ లింగారెడ్డి తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్యే, శాసనమండలి మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేసేందుకు కాంగ్రెస్, బీజేపీ సీనియర్ నాయకులు ముందుకు రావడం సంతోషకరమన్నారు. జెండా ఎజెండా లేని కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను ఉద్ధరిస్తామంటూ మోసపూరిత మేనిఫెస్టోలు ప్రకటిస్తూ తెలంగాణ ప్రగతి నిరోధకులుగా తయారయ్యారని విమర్శించారు. 60 ఏళ్ల పాటు తెలంగాణ ప్రగతిని ఆమడ దూరంలో ఉంచిన కాంగ్రెస్ పార్టీ నేడు తిరిగి అధికారంలోకి వస్తే ధరణి రద్దు చేస్తామంటూ ప్రకటించడం వారి రైతు వ్యతిరేక విధానాలను ప్రస్ఫుటిస్తోందన్నారు. శ్రీశైలం, లింగారెడ్డిల చేరికలతో పటాన్చెరు మండలంలో బిఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరినట్లు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు సపనా దేవ్, శంకర్ యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, అంజయ్య యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు పాండు, సర్పంచులు ఉపేందర్, లక్ష్మణ్, గోపాల్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి





నవతెలంగాణ-జిన్నారం

ప్రజలందరూ తనను ఆశీర్వదించి.. పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొడకంచి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ శ్రేణులు బీఎస్పీలో చేరగా.. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మండలంలోని అండూరు ఇమామ్‌నగర్, సోలక్పల్లి తదితర గ్రామాల్లో బీఎస్పీ శ్రేణులు సోమవారం విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొడకంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రొయ్యపల్లి సత్యనారాయణ, మెండే లక్ష్మణ్, నరసింహ, మోజేష్, బృందం, మండల నాయకులు నీలం సత్యనారాయణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్: అమీన్‌పూర్ మండలం జానకంపేటకు చెందిన వార్డ్ సభ్యులు సుధాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కిషోర్ ఆధర్యంలో నలబై మంది తమ పార్టీలకు గుడ్ బై చెప్పి.. బీఎస్పీ లో చేరారు. పటాన్‌చెరు బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ వారికి సోమవారం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనుల ఆత్మ గౌరవంతో రెండు పార్టీలు ఆటలాడుతున్నాయని విమర్శించారు. మన జాతి బిడ్డలకు చట్ట సభల్లో అవకాశం వస్తేనే సబ్బండ వర్గాల ప్రజ లకు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తన ను నమ్మి అండగా నిలబడుతున్న ప్రతీ ఒక్కరికి ఋణపడి ఉంటానన్నారు. నవంబర్ 30 వరకు తనకోసం పని చేస్తే.. ఆ తరువాత ఐదేండ్లు తాను ప్రజలందరికీ అండగా ఉండి సేవ చేస్తానన్నారు. ఏనుగు గుర్తుపై ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.



కాటా గెలుపు ఖాయం

నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్‌గౌడ్ గెలుపు తథ్యమని జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సోమ వారం విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే,సీనియర్ నేత నరేందర్‌రెడ్డి, గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయ్, మాజీ సర్పంచ్ మద్దూరు పటేల్ అశోక్, యువత అధ్యక్షులు నరేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి లక్ష్మీ పూజల్లో ప్రముఖులు

నవతెలంగాణ-జహీరాబాద్

దీపావళిని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం చేపట్టిన పూజా కార్యక్రమాల్లో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై.నరోత్తంలు పాల్గొన్నారు. జహీరాబాద్ పట్టణంలోని అతిథి హెూటల్‌లో జరిగిన లక్ష్మీ పూజలో డీసీఎంఎస్ చైర్మెన్ యం.శివకుమార్, మండల వ్యాప్తంగా పలు దుకాణాల్లో పూజలు నిర్వహించి.. ఆనందోత్సవాల మధ్య దీపావళి పండుగను జరిపారు.



జిన్నారంలో గులాబీల ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో పటాన్చెరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మైపాల్ రెడ్డికి మద్దతుగా గులాబీ శ్రేణులు సోమవారం విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి,శ్రీధర్ గౌడ్, మంద రమేష్ సత్యనారాయణ, నరసింహులు చంద్రారెడ్డి, అంజిరెడ్డి, మోహన్ నిఖిల్ గౌడ్ జీతాచారి, రాము మంగలి రమేష్ రాహుల్, బంటి బీఆర్ఎస్ బృందాలు పాల్గొన్నారు

వెల్టూరులో కాంగ్రెస్ కార్యకర్తల ప్రచారం



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని వెల్టూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిం చారు. ఈ పథకాలతో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి జరుగు తుందని.. కాబట్టి జగ్గారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, ఫయాజ్, సామెల్, దశరథ్, రాజ్ కిరణ్, సుధీర్, నిజాముద్దీన్, నవీన్, ప్రశాంత్, మల్లన్న, అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-హత్నూర

సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రస్తుత ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన నాయకులు, యువకులు సోమవారం భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి, సునిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పదేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంజనేయులు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దుర్గారెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి, వీరేశంగౌడ్, వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన సురేష్, మారుతి, హాసన్ పాశా, అభినాష్ తదితరులు బొల్లారం సీనియర్ నాయకులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన యువకులందరూ రాబోయే అసెం బ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి,





కౌన్సిలర్లు వరప్రసాద్ రెడ్డి, గోపాలమ్మ వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు అంజా గౌడ్, సంగమేశ్వర్, అరవింద్, బజరంగ్‌తోపాటు పలువురు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజు రాథోడ్, ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మి రవీందర్ నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పరమేష్, మనూర్ మండలాధ్యక్షులు విఠల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల పరిధిలోని నల్తూర్ గ్రామంలో





జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు రాజేష్, సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్రావు, సర్పంచ్ జనార్ధన్ ఆధ్వర్యంలో ఎన్ఎమ్ఆర్ శ్రేణులు పురం పెంటయ్య పురం నాగరాజు, యాట శివ బృందాలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ కార్యక్రమంలో ప్రభు, నాయికోటి లక్ష్మణ్, రాజు,కృష్ణ, రాజు, యాదయ్య, శ్రీనివాస్, అశోక్, నాగభూషణం, అశోక్, వెంకటేష్, రమేష్, కుమార్, బాలు, ఇంద్ర, బిక్షపతి, కుమార్, శ్రీహరి మహేష్, అనిల్ గణేష్, సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని అనంతారం, మంబాపూర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో ఘనంగా దీపావళి



నవతెలంగాణ-జిన్నారం

మండల వ్యాప్తంగా దీపావళి పర్వదినాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయపద్ధంగా ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా లక్ష్మీ పూజలు చేసి.. టపాకాయలు కాల్చారు.



అందోల్ మండలంలో దామోదర్ ప్రచారం

నవతెలంగాణ-జోగిపేట

మాజీ డిప్యూటీ సీఎం, అందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ అందోల్ మండల పరిధిలోని కిచనాపల్లి, ఎర్రారం, కంసాన్పల్లి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివరాజ్, పద్మనాభ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మహిపాల్, ప్రవీణ్ కుమార్, పృథ్వీ రెడ్డి, హనుమంతు, మధుసూదన్‌రెడ్డి, రమేష్‌గౌడ్, సురేష్, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్, రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి ఆధ్వర్యంలో పోచమ్మకు బోనాల సమర్పణ



నవతెలంగాణ-కొండపాక

దుద్దెడ గ్రామదేవతలైన ముత్యాల పోచమ్మ దూసకుంట నల్ల పోచమ్మలకు మార్కండేయ పద్మశాలి సవరాజం ఆధ్వర్యంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం బోనాలు సమర్పించారు. అంతకుముందు ఇరువురు అమ్మవార్లకు సంప్రదాయబద్ధంగా రథంపై చీర నేసే కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. గ్రామంలోని పురవీధుల గుండా డప్పు చప్పుల మధ్య రథాన్ని ఊరేగిస్తూ భక్తిశ్రద్ధలతో నేతన్నలు చీరను నేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించారు. గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి శోభాయాత్రలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా రథంపై నేత కార్మికులతో కలిసి చీరను నేసి తన భక్తిని చాటుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ నేత, రాష్ట్ర ఫారెస్ట్ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి చీర నేత శోభ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. చీరను నేసి అమ్మవారికి ముడుపు కట్టారు. మరోవైపు మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గజ్వేల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గ్రామ నాయకులు సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్‌గౌడ్, ఎంపీటీసీ గురజాడ బాలాజీ ,ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అనంతల నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, దోమల ఎల్లం యాదవ్, మంచాల చిన్న శ్రీనివాస్, బాకీ ప్రభాకర్, కొమ్ము స్వామి తదితరులు చీర నేత శోభాయాత్రలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అనంతరము మార్కండేయ పద్మశాలి సంఘం మహిళలు భక్తిశ్రద్ధలతో ఇరువురు అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బొజ్జ మహదేవ్, ప్రధాన కార్యదర్శి చిలగాని శ్రీనివాస్ ,ముఖ్య సలహాదారు వడ్లకొండ శ్రీనివాస్, వడ్లకొండ మల్లేశం, బొజ్జ నారాయణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని జనగాం, చౌటపల్లి, పెద్దతండ మార్కెటింగ్ సెంటర్లను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విద్యాసాగర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, డిఏంజి ప్రసాద్, వివోఏలు అనిత, కౌసల్య, రేణుక, రాజు కమిటీ మెంబర్లు స్వప్న పాల్గొన్నారు.

16న ఉచిత గ్రహణమొర్రి శాస్త్ర చికిత్స

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో మల్టి పర్పస్ పాఠశాలలో గల భవిత కేంద్రంలో 16న జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో బసవతారకం హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో గ్రహణ మొర్రి, గ్రహణ శూల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు బసవతారకం హాస్పిటల్ హైద్రాబాద్‌లో నిర్వ హించబడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రహణ మొర్రి కలిగిన 3 నుంచి 18 వయస్సు వరకు గల పిల్లలు అర్హులనీ, వీరు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డ్‌తో హాజరు కావా లన్నారు. ఈ అవకాశాన్ని మండలములో అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు రంగనాథ్ కమ్యూనిటీ మోబిలైసింగ్ ఆఫీసర్‌ని 9030855574 ను సంప్రదించాలని సూచించారు.

కార్మికుల పక్షాన అసెంబ్లీలో గళమెత్తే గొంతుక..

మల్లికార్జున్‌నే గెలిపించండి



- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది ఎర్రజెండా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్యం, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ వాజిద్‌అలీ, యాదగిరి
- పటాన్‌చెరు పట్టణంలో విస్తృతంగా ప్రచారం

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల పక్షాన గళమెత్తే గొంతుకను అసెంబ్లీకి పంపించాలని.. అందుకు సీపీఐ(ఎం) అభ్యర్థి జె.మల్లికార్జున్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్యం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి వాజిద్ అలీ, యాదగిరి కోరారు. మల్లికార్జున్‌ను గెలిపి ంచాలని కోరుతూ పటాన్‌చెరు పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ, శాంతినగర్ కాలనీల్లో వారు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో లక్షలాది మంది కార్మికులు, పేదలు అనేక సమస్యలతో బాధపడుతున్నా రన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సీపీఐ(ఎం) పోరాడుతోంద న్నారు. 'పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. కార్మికులకు బీమా వంటి భద్రత సౌకర్యాలు కల్పించాలి. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఉద్యమాలు చేసింది' అని అన్నారు. కార్మికులు చేస్తున్న పోరాటాలకు సీపీఐ(ఎం) ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్మిక నాయకుడిగా జె.మల్లికార్జున్ నిరంతరం కార్మికుల సమస్య లపై పోరాడ ుతున్నారన్నారు. కార్మికుడిగా, కార్మిక నాయ కుడిగా ఉన్న మల్లికార్జున్ మాత్రమే కార్మికుల సమస్యలు తెలుసన్నారు. అసెంబ్లీలో కార్మికుల పక్షాన గొంతు వినిపించాలంటే మల్లికార్జున్‌ను గెలిపించాలని, సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయ కులు కార్యకర్తలు నాయుడు బాబు, రాజు, మహేష్, వాణి, సంజీవ, నాగరాజు, రాంచందర్, దినేష్, వీరన్న, ఏ సతీష్, శ్రీశైలం, మహేష్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కోసం..

కార్మికుల విరాళం



నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్ ఎన్నికల నిమిత్తం మండల పరిధిలోని టీఐడీసీ పరిశ్రమ యూనియన్ ప్రతినిధులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్యకు సోమవారం విరాళాన్ని అందజేశారు. నిరంతరం కార్మిక, కర్షక, బడుగు బలహీనవర్గాల సమస్యలపై.. ప్రజా గొంతుకై పని చేస్తున్న సీపీఐ(ఎం)కు ఈ ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని రాజయ్య అన్నారు. కాగా మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కార్మికులు ముక్తకంఠంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఐడీసీ పరిశ్రమ యూనియన్ కార్మికులు, సీఐటీయూ నేతలు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి ఓటు వేయండి

నవతెలంగాణ-జహీరాబాద్

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని రాయిపల్లి (డి) గ్రామంలో డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణలతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ జెడ్పీటీసీలు మాణిక్యమ్మ, ఎసు రత్నం, రైతు అధ్యక్షులు తాజుద్దీన్, మండల యువత అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీతంలో పీహెచ్‌డీ ప్రవేశాలు

- ఈనెల 30 వరకు దరఖాస్తులకు గడువు

నవతెలంగాణ-పటాన్‌చెరు

2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక పీహెచ్‌డి కోసం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. గీతం హై దరాబాద్, విశాఖ పట్టణం, బెంగళూరు ప్రాంగణాల్లో ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్, న్యాయశాస్త్రం, పబ్లిక్ పాలసీలతో పీహెచ్‌డి చేయాలని అభిలషించే ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవచ్చన్నారు. ఈ కోర్సులో చేరిన పరిశోధక విద్యార్థులకు అత్యాధునిక పరిశోధనా సౌకర్యాలు, నెలవారీ రూ.40 వేల మూర్తి ఎక్సలెన్స్ ఫెలోషిప్, పత్ర సమర్పణ, వివిధ సదస్సులలో పాల్గొనడానికి వీలు కల్పించడంతో పాటు ఇంటర్ షిప్, టీచింగ్ అసిస్టెంటిస్ షిప్ ద్వారా 'చదివేటప్పుడే సంపాదించుకునే' అకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఆయా కోర్సులకు దరఖాస్తు చేయాలనుకునే వారికి సంబంధిత డొమైన్ లో కనీసం 75 శాతంతో నాలుగేళ్ల డిగ్రీని కలిగి ఉండాలని, లేదా



సంబంధిత డొమైన్ మాస్టర్స్ లో మూడేళ్ల డిగ్రీని 55 శాతంతో కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను ఈనెల 20వ తేదీలోగా సమర్పించాలని, ఆన్ లైన్ పీహెచ్ డి ప్రవేశ పరీక్షను డిసెంబర్ 10న నిర్వహిస్తామని, తుది ఫలితాలను జనవరి 12న వెల్లడిస్తామని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం www.gitam.edu/PhDని సందర్శించాలని, లేదా phdsupport@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

కాటా శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు





నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని క్యాసారానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో.. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఆయన బృందం, వినాయక యూత్, అంబేద్కర్ యూత్, ఎస్ఆర్‌పీఎస్ యువసేన సభ్యులు మొత్తంగా సుమారు 150 మంది సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాట శ్రీనివాస్ గౌడ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారని ఆరోపి ంచారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. కాబట్టి ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయ కులు శివానందం, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన శంకర్ లాల్ బృందం మరియు మహిళలు 150 మంది విజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పటాన్‌చెరు నియోజకవర్గ కాం గ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్‌గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



ఘనంగా కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట

పుట్టుక నీది, చావు నీది బతకంతా దేశానిదని ఎలుగెత్తి చాటిన గొప్ప కవి కాళోజీ నారాయణరావు అని ప్రముఖ బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం అన్నారు. కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా సోమవారం సిద్దిపేటలో కవులు బస్వ రాజ్ కుమార్, శ్రీచరణ్ సాయి దాసులతో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ యాస, భాషకు పట్టం గట్టిన కాళోజీ నారాయణరావు చిరస్మరణీయులు అన్నారు. తన రచనలతో తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పిన కాళోజి బాటలో యువత నడవాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ దుబ్బాక అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కోనాయిపల్లి (పీటి) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు మద్దతుగా పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు యువకులు ఆయన వెంట ఉండి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ యువత అధ్యక్షులు ఆంక్షారెడ్డి, మల్లారెడ్డి, సంతోష్, పంతులు, నర్సింహచారి, సర్వేష్‌గౌడ్, లద్దిపీర్ల శ్రీనివాస్‌గౌడ్, నాగరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సునీతా లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలవాలని పూజలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించాలని పోతారం గ్రామ సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి బద్రీనాథ్ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అనేక సంక్షేమ అభివృద్ధి పేదల సంక్షేమ కోసం చేపట్టిన కార్యక్రమాలే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. సునీతారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతున్నారని సర్పంచ్ మాధవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌ను ఓడించాలి

నవతెలంగాణ-చేగుంట: తెలంగాణ రాష్ట్ర సంపాదన దోచుకుంటూ అధికారం వెలగబెడుతున్న బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బి కొండాపూర్, బోనాల, పులిమామిడి, కిష్టాపూర్ గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మోసం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికే రెండుసార్లు ఓట్లు వేసి మోసపోయామని, మళ్ళీ మోసపోయి గోస పడవద్దని అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, రాంపూర్ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింలు, బీసీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ గోవిందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంబాల నాగరాజు, ఎండి అజమతుల్లా, సంగ్రుగు శ్రీకాంత్, పుర ఆగమయ్య, మాణిక్ రెడ్డి బోనాల అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను గెలిపించుకుంటాం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మూడో సారి సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామంటూ మనోహరాబాద్ మండలం దమ్మక్కపల్లి గ్రామ ప్రజలు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. మనోహరాబాద్ మండల ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్‌ముదిరాజ్, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డిలు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓట్లేసి గెలిపించుకుంటామంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. .

పవర్ పార్టీ లీడర్లకు పండుగ నజరానా?

నవ తెలంగాణ కొమురవెల్లి

పవర్ పార్టీ కి చెందిన అభ్యర్థి మండలంలోని అన్ని గ్రామాలలో సొంత పార్టీ నేతలకు గ్రామ శాఖ నుండి మొదలు కొని మండల శాఖ వరకు, వార్డు మెంబర్ల నుంచి మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీల వరకు దీపావళి పండుగ నజరానాను డబ్బుల రూపంలో పంపిణీ చేసినట్టు గ్రామాలలో జోరుగా చర్చ సాగుతోంది. మండలంలోని 11 గ్రామాలలో ఆయనకు అనుకూలమైన వార్డు మెంబర్లకు పండగ ఖర్చులకు ఒక్కో వార్డు మెంబర్ కు పదివేలు ముట్ట చెప్పారట. పవర్ పార్టీ కి అనుకూలమైన సర్పంచులతో పాటు, సొంత పార్టీ ప్రజాప్రతినిధులకు ఒక్కొక్కరికి 30వేలు, మండల వ్యాప్తంగా గ్రామ శాఖ అధ్యక్షుల నుండి మొదలు మొదలుపెట్టి మండల శాఖ దాకా రూ 20 వేల నుండి 30 వేల వరకు అ అభ్యర్థి అనుయాయుల ద్వారా ముట్టినట్టు సమాచారం. ఇంత పెద్ద పండుగ ఆఫర్ మన లీడర్లకు ఎందుకు ఇచ్చారంటూ ఓ ముఖ్య నేత అభ్యర్థిని అడిగాడట నేను ఈ నియోజకవర్గానికి కొత్త కాబట్టి పార్టీ పరిస్థితి గ్రామాలలో ఎలా ఉందో అంచనా వేయలేకపోతున్నాని అందుకే మన పార్టీకే ఓట్లు వేయించడానికి పండగ నజరానా ఇస్తున్న అన్నట్లు సమాచారం.ఈ రకంగా గ్రామాలలో అ పార్టీ నాయకుల తో పాటు ప్రజాప్రతినిధులకు పండగ నజరానా అందడంతో గ్రామాలలో ఉన్న పవర్ పార్టీ కార్యకర్తలు అలుగుతున్నారట. అభ్యర్థి మాకెందుకు నజరానా పంపలేదంటూ కొంతమంది కార్యకర్తలు బహిరంగంగానే గ్రామాల్లో ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్నారట. ఇక ఓటర్లైతే పవర్ పార్టీ నేతల మీద గుర్రు గా ఉన్నారట, గ్రామాలలో దీపావళి పండుగ నాడు పవర్ పార్టీ నేతలకు వచ్చిన డబ్బులేమో కానీ కొత్త చిక్కులు తెచ్చి పెట్టిందంటూ లోలోపల మదన పడుతున్నారట. ఆ నోట ఈ నోట నజరానా విషయం తెలుసుకున్న ఓటర్లమో ప్రచారానికి వెళ్లిన లీడర్లను మీరు చెప్పిన వాళ్లకు మేమెందుకు ఓట్లు వేయాలని ప్రశ్నిస్తున్నారట. గ్రామాలలో సొంత పార్టీ నాయకులకు పండగ నజరానా ఇచ్చి మచ్చిక చేసుకుందామనుకున్న పవర్ పార్టీ అభ్యర్థికి కొత్త చిక్కులు తెచ్చిపెట్టిందంటూ పలువురు నేతలు మాట్లాడుకుంటున్నారు. లీడర్ల ప్రజాప్రతినిధులు అభ్యర్థి ఇచ్చిన నజరానాతో సంతోషంగా ఉన్నా ఆ పార్టీ కార్యకర్తలు అలుగుతుం డడంతో అభ్యర్థి లేని తలనొప్పులు తెచ్చుకున్నట్లు అయ్యింది . ఎన్నికలవేళ ఇంకా ఈ అభ్యర్థి ఓట్ల కోసం ఓటర్లకు ఏమేమి ఆఫర్లు ఇస్తాడో చూడాల్సిందే.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



నవతెలంగాణ-జహీరాబాద్

ఈ అసెంబ్లీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు పరిశీలకులు పవన్‌కుమార్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఈవీ ఎంలను భద్రపరిచే స్టోర్ రూమ్‌లను సోమ వారం పరిశీలించారు. అనంతరం ఆదర్శ విద్యా లయాల్లో పోలింగ్ బూత్‌లను, ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలి ంచారు. బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని ఓటర్ లిస్టుల తయారీ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ వెంకరెడ్డి, డీఎస్పీ రఘు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'జహీరాబాద్' నుంచి బరిలో 28 మంది

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గానికి మొత్తంగా 30 నామినేషన్లు దాఖలైన విషయం తెలిసిందే. అయితే అందులో రెండు నామినేషన్లను సరైన పత్రాలు లేనం దున తిరస్కరించినట్టు ఎన్నికల అబ్జర్వర్, ఆర్డీఓ వెంకరెడ్డి తెలిపారు. సోమవారం నిర్వ హించిన స్క్రూటినీలో ఆగమ ప్రమీల, బేకరి సిద్దన్న అనే ఇద్దరు సరైన పత్రాలు దాఖలు చేయకపోవడంతో వారి నామినే షన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. దా ంతో జహీరాబాద్ నియోజకవర్గానికి మొత్త ంగా 28 మంది ఎమ్మెల్యే బరిలో ఉన్నారు.

లక్షకుపైగా మెజారిటీతో గెలిపించుకోవాలి

- తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్షకు పైగా మెజారిటీతో గెలిపించుకో వాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ ప్రజలను కోరారు. సోమవారం తూప్రాన్ మున్సిపల్ ఒకటవ వార్డులో మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార నిర్వ హించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజ కవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సరాఫ్ సతీష్ చారి, ప్రధాన కార్యదర్శి ఏర్పుల లక్ష్మణ్, వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు మాజీ వార్డ్ మెంబర్లు ఆత్మ కమిటీ మెంబర్స్ వార్డు అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు వివి ధ సంఘాల నాయకులు యువకు లు భారీగా పాల్గొన్నారు.

అభివృద్ధిలో మేటి అమీన్‌పూర్

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మేటిగా నిలిపామని పటాన్‌చెరు శాసనసభ్యులు, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ఓడిఎఫ్ కాలనీ, లాల బావి కాలనీ, భరత్ నగర్ కాలనీ, సాయి అంబికా కాలనీ, బృందావన్ టీచర్స్ కాలనీ, ఇండస్ వ్యాలీ హోమ్స్ కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడ ుతూ..రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.



ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు బాల్ రెడ్డి, ఆయా వార్డుల సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శికి పితృవియోగం



నవతెలంగాణ-నార్సింగి

మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంచనూరి రాజేష్ తండ్రి అంచనూరి బాలయ్య సోమవారం ఉద యం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో బాలయ్య మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ , దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి రాజేష్‌ను ఫోన్‌లో పరామర్శించారు. పార్టీ మండల నాయకులతో పాటు జెడ్పీటీసీ బజాపురం కృష్ణా రెడ్డి, పార్టీ మండల ఎన్నికల ఇంచార్జీ చిందం రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, ఎంపీటీసీ సత్యనారాయణలు రాజేష్‌ను పరామర్శించారు.

దీపావళి రోజున అపశృతి

నవతెలంగాణ-మిరుదొడ్డి

దీపావళి రోజున అక్బర్‌పేట బొంపల్లి మండల కేంద్రంలోని ఫుట్వేర్ షాపులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సిద్దిపేట పట్టణానికి చెందిన నారాయణ గత 16 సంవత్సరాలుగా అక్బర్‌పేట వద్ద ఫుట్వేర్ షాప్‌ను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. దీపావళి పండుగ కావడంతో సాయంత్రం షాప్‌లో పూజలు ముగించుకొని దుకాణాన్ని మూసి వెళ్లిపోచారు. పండుగను పురస్కరించుకొని స్థానికులు బాణాసంచా కాల్చడంతో మెరుగులు షాప్‌లోకి వెళ్లి ప్రమాదం జరిగిందో లేదంటే షాప్‌లో దీపావళి పండుగను పురస్కరించుకొని వెలిగించిన దీపావళ్లో ప్రమాదం చోటు చేసుకోవచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. మూసి ఉన్న దుకాణంలో నుండి ఒక్కసారిగా మంటలు ఎగిసి పడటంతో స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారాన్ని అందించారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మాటలను ఆర్పేయడంతో పెను ప్రమాదం తప్పింది. దుకాణంలో ఉన్నటువంటి సుమారు ఐదు లక్షల సామాగ్రి కాలి బూడిదయ్యిందని బాధితుడు నారాయణ వాపోయారు.



కొండా ఎల్లయ్య మృతి బాధాకరం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి కొండా ఎల్లయ్య మృతి బాధాకరమని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. హైదరాబాదులో ఎల్లయ్య గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ సోమవారం ఎల్లయ్య నివాసంలో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలికే బీజేపీని ఓడిస్తాం

- జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బైరి రమేష్

నవతెలంగాణ-చేర్యాల

ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలికే బీజేపీని ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామని మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో మాదిగల కంటే మాలలే అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, కొన్ని రాజకీయ పార్టీలు ఉమ్మడి ఏపీలోని లెక్కలను బూ చిగా చూపించి మాల మాదిగలను విడగొ ట్టాలని అధికారం ఎ హైపు చూడకుండా వర్గీ కరణ అస్త్రాన్ని పదేపదే ప్రయోగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుట్టి ఆగమల్లు, జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్టరాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పాక నాటి భాస్కర్, బడుగు అనిల్, కాటం నవీన్, శ్రీరాం భాను పాల్గొన్నారు.



ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ధ్యేయం

నవతెలంగాణ-బెజ్జంకి : తెలంగాణ రాష్ట్రాభి వృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పని చేస్తూ రానున్న రోజుల్లో మరింత ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మానకొండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు బిగుల దుర్గ సుదర్శన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికి ఇంటింటా అందించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మరోసారి గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్ తోనే సుపరిపాలన

నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ తోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ మెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గజ్వేల్ అభ్యర్థి కేసీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సాయిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బబ్బూరి రాందాస్ గౌడ్, ప్రవీణ్ చారి, మాదవరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్, బట్టు శ్రీనివాస్, నాయకులు మేకల కనకయ్య, పిట్ల సత్యనారాయణ, సుగుణాకర్ రెడ్డి, కనక సేన, ప్రభాకర్, ఎల్లయ్య, హన్మంత్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులున్నారు.

